

## రేవంత్‌రెడ్డిని కలిసిన పాలకుర్తి అభ్యర్థిని హనుమండ్ల యశస్విని రెడ్డి

2

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 30, అక్టోబర్ 2023
పేజీలు: 04

# కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుంటా..



## కలిసికట్టుగా పనిచేయండి..

- తొర్రూర్‌ను అభివృద్ధి చేసింది మనమే!
- మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాల ఆత్మీయ సమీక్ష సమావేశాలలో మంత్రి ఎర్రబెల్లి

తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 29:

**కార్యకర్తలతో నిరంతరం** కలిసి ఉంటున్నానని, మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ, మీ వెంటే ఉంటున్నానని, మీరంతా కలిసి కట్టుగా పని చేయాలని, తన గెలుపు కోసం ఈ నెల రోజులు పాటు పడితే, వచ్చే 5 ఏళ్ళు తను కార్యకర్తల అభివృద్ధి కోసం పని చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్‌లో మిగతా 2లో..





## విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- మీ భవిష్యత్‌కు నాది భరోసా
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్):

పాలకుర్తి నియోజకవర్గ విద్యార్థులకు ఎల్లవేళలా తోడుంటానని, విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీ మిగతా 2లో..

# ఓటే మా ఆయుధం

- బాలరాజును ఇంటికి పంపించమే మా లక్ష్యం
- నా నల్లమల్ల ప్రజల్లారా అధైర్య పడకండి.. మీ వెంట నేనుంటా
- సారంబండ తాండలో కాంగ్రెస్ గూటికి తండా వసూలు
- డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 29:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అనే ఆయుధాన్ని ఇవ్వడం జరిగింది. అట్టి ఓటు హక్కును వినియోగించుకుని తమ ఓటు ద్వారా రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే బాల్ రాజుకు తగిన గుణపాఠం చెప్పి ఇంట్టికి పంపిస్తామని నియోజక వర్గంలోని చారకొండ మండలం సారబండ తండా గ్రామ ప్రజలు ముక్కుమ్మడిగా ఏకమై మాజీ సర్పంచ్, డిప్యూటి సర్పంచ్, వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పార్టీకి రాజీనామా చేసి నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. మిగతా 2లో..



# కార్యకర్తల కష్ట సుఖాలలో తోడుంటా!

(మొదటిపేజీ తరువాయి..)

జరిగిన వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో మంత్రి గ్రామాల వారీగా ఆదివారం ఆత్మీయ సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. గ్రామాలను అభివృద్ధి చేసింది మనమే. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇవ్వాళ గ్రామాలు అన్ని మౌలిక సదుపాయాలు సంతరించుకున్నాయి. అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయి. ప్రజల వద్దకు పరిపాలనను తీసుక వచ్చాము. తొర్రూర్ డివిజన్ కేంద్రము చేశాం. మున్సిపాలిటీ ని చేశాం. రూ.150 కోట్లతో తొర్రూర్ను అభివృద్ధి పరిచాము. అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజల కష్ట సుఖాలలో పాలు.పంచుకున్నం. ఇప్పటిదాకా గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించానన్నారు. ఇక కార్యకర్తల బాగోగులు



చూస్తామని హామీ ఇచ్చారు. మన మధ్య ఏమైనా భేదాభిప్రాయాలు ఉంటే పక్కన పెడదాం. కలిసికట్టుగా పని చేద్దాం అని మంత్రి ఉద్బోధించారు. గ్రామాల వారీగా జరిగిన అభివృద్ధిని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, మన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి అని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలాల ఇంచార్జిలు పార్టీ మండల, గ్రామాల అధ్యక్షులు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రేవంత్‌రెడ్డిని కలిసిన పాలకుర్తి అభ్యర్థిని

# హనుమండ్ల యశస్విని రెడ్డి

పాలకుర్తి (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 29:

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమండ్ల యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి కుటుంబం ఆదివారం హైదరాబాద్ లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి టికెట్ కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని పాలకుర్తి ప్రజలకు ఎల్లవేళలా సేవ చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ ఉన్నారు.





### విద్యార్థులను కంటికి రెప్పలా

# కాపాడుకుంటా..

(మొదటిపేజీ తరువాయి..)

రాజ్, గ్రామీణాభివృద్ధి ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూర్ మండల కేంద్రంలో మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావును బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో కోడకండ్ల, తొర్రూర్, పెద్దవంగర, దేవరుప్పుల, రాయపర్తి, పాలకుర్తి మండలాల అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ...పాలకుర్తి గ్రామీణ ప్రాంత విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు హైదరాబాద్ తరహా కోచింగ్ వేల మంది విద్యార్థులకు పాలకుర్తి, తొర్రూరు కేంద్రంగా నిర్వహించి, ఉచిత భోజన సౌకర్యంతో పాటు, ఖరీదైన మెటీరియల్ అందించి, అత్యధిక మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్టు ద్వారా కృషి చేశామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడి నిష్క్రమించిన విద్యార్థులకు ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్టు అధ్వర్యంలో ఐ.టి, ఎం.ఎన్.సి 80 కంపెనీలను నియోజకవర్గానికి తీసుకోచ్చి మండల కేంద్రాలలో మెగా జాబ్ మేళాలు నిర్వహించి 4000వేల మంది విద్యార్థులకు జాబులు ఇప్పించినట్లు గుర్తు చేశారు. కరోనా సమయంలో సొంత బంధువులు, ఆత్మీయులు దగ్గరకు రాని పరిస్థితుల్లో వారికి సొంత డబ్బుతో వైద్యాన్ని అందించి, నియోజకవర్గ ప్రజలందరికీ ఎక్కడో ఉన్న అనందయ్య మందును తెచ్చి, ఇంటింటికి పంపిణీ చేశామని పాలకుర్తి మండలంలో ప్రభుత్వ డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల, ఇంటర్ కళాశాల తీసుకురావడం జరిగిందని, ప్రతి గ్రామగ్రామాన ప్రభుత్వ బడులకు కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశామని, బీఆర్ఎస్వి విద్యార్థులు మన అభివృద్ధిని గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్, తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గిలకత్తుల సోమశేఖర్ గౌడ్, బీఆర్ఎస్వి కోడకండ్ల అధ్యక్షుడు ధరావత్ రాహుల్ గాంధీనాయక్, బీఆర్ఎస్వి దేవరుప్పుల అధ్యక్షులు పందెనబోయిన మధు, బీఆర్ఎస్వి రాయపర్తి అధ్యక్షుడు సత్తూరి నాగరాజు, బీఆర్ఎస్వి పెద్దవంగర అధ్యక్షుడు పానుగోత్ ప్రదీప్, తొర్రూర్ మండల అధ్యక్షుడు మేడి రాకేష్ లు పాల్గొన్నారు.

# ఓటే మా ఆయుధం

(మొదటిపేజీ తరువాయి..)

ఆదివారం నాడు దాదాపు 300 మందికి పైగా బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన మాజీ సర్పంచ్, డిప్యూటీ సర్పంచ్‌లు మాట్లాడుతూ.. నియోజర్గంలోని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆగడాలు, దౌజన్యలు, తన నియంత పోకడ, పాలన నచ్చాక పోవడంవల్ల కాంగ్రెస్ గూటికి చేరుకున్నమని వారు తెలిపారు. ఎన్నికల్లో బాల్రాజుకు మా అమూల్యమైన ఓటు హక్కు ద్వారా తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అచ్చంపేట ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే, కొడుత, తిడత, ఓట్లు వెయ్యకపోతే రెస్ట్ తీసుకుంట అంటున్నా ఫామ్ హౌస్ దొంగా, గుప్త నిధులు రాజ, గుండా బాలరాజు వ్యవహార శైలి నచ్చక వలసవాది చేతిలో బందీ అయిన ఆత్మగౌరవం కాపాడాలి, స్థానికుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణనే గెలిపించాలని తండా వసూలు ముక్త కంఠంతో అంటున్నారు. ఈ సందర్భంగా బి అర్ యస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి డా. వంశీకృష్ణ సమక్షంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి



సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని తీరుతామని వారు ధీమా





వ్యక్తం చేశారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలుపై కాంగ్రెస్స్ పార్టీ ప్రత్యేక పోకస్ పెడుతూ గ్రామాల్లో విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత వంటి అద్భుత పతకాలను నియోజక ప్రజలకు వివరిస్తూ ప్రజలకు దగ్గరౌతున్నరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ వార్డు మెంబర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు వందలాదిగా పాల్గొన్నారు.

# నాగం రాకతో బీఆర్ఎస్‌కు మరింత బలం

- త్వరలో టీఆర్ఎస్ గూటికి చేరనున్న నాగం జనార్దన్ రెడ్డి..
- మంత్రి కేటీఆర్, హరీష్ రావు, గువ్వల బాలరాజ్ తో మంతనాలు..





**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 29:**

మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి గులాబీ గూటికి చేరుతుండడం పట్ల ఆ పార్టీకి మరింత బలం అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీష్ రావు, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కలిసి మంతనాలు చేశారు. హైదరాబాద్‌లోని నాగం నివాసంలో తాజా రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి కేటీఆర్, హరీష్ రావు, గువ్వల బాలరాజులతో నాగం జనార్ధన్ రెడ్డి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగం జనార్ధన్ రెడ్డిని మంత్రులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆహ్వానించారు. అనంతరం నాగం జనార్ధన్ రెడ్డి మీడి యాతో మాటాడారు. కార్యకర్తల కోరిక మేరకు కాంగ్రెస్ కు రాజీనామా చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే ముఖ్య మంత్రి కేసీఆర్‌తో సమావేశమై.. ఆ తర్వాత ముహూర్తం నిర్ణయించుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరుతానని



కార్యకర్తల సాక్షిగా తెలుపుతున్నానన్నారు. కాంగ్రెస్‌లో పార్టీలో జరుగుతున్న పరిణామాలు తనను కలిచివేశాయన్నారు గుర్తు చేస్తూ మంత్రులతో సంభాషించారు.



## సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి నాగం జనార్ధన్ భేటీ

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 29:**

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో భేటీ అయిన మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజుతో కలవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన అనంతరం, ప్రగతి భవన్ లో ఆదివారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుతో మాజీమంత్రి నాగం జనార్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తెలంగాణ సీనియర్ రాజకీయవేత్త, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజులు సీఎంతో కలిశారు.





## గ్రీవెన్స్ డే రద్దు



**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 29:**

ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే ఈనెల అక్టోబర్ 30వ తేదీ సోమవారం అనివార్య కారణములచే రద్దు చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ శశాంక నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు తమ విజ్ఞప్తులు దరఖాస్తులు అందించేందుకు కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని తెలియజేశారు.

## సదాశివపేటలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

**ఉమ్మడి మెదక్, భామిని రఘుపతి నేటి ఫోకస్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం తేది 19-10-2023 ఆదివారము ఉదయము 11-00 ఏర్పాటు చేయడమైనది ఇట్టి కార్యక్రమమునకు గౌరవనీయులు చేనేత శాఖ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ చింత ప్రభాకర్ ముఖ్యఅతియులుగా పాల్గొనగా రాష్ట్ర పద్మశాలీలు శ్రీరామ శ్రీనివాస్ మత్స్య ప్రభాకర్ సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గుండు సత్యనారాయణ జహీరాబాద్ పట్టణ పద్మశాలి అధ్యక్షులు శ్రీ మాణిక్యం జనార్ధన్ పటానచెరువు పద్మశాలి అధ్యక్షులు శ్రీ సీత వైద్యం కిషోర్ సదాశిపేట పద్మశాలీల అధ్యక్షులు కార్యదర్శులు పట్టణ పద్మశాలీలు పాల్గొనినారు ఇట్టి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమము సదాశిపేట పట్టణ పద్మశాలి సంఘము అధ్యక్షులు శ్రీ మునిపల్లి విశ్వనాథం నక్క ప్రభాకర్ చిలువరి వెంకటేశం కోట రవీందర్ పాస్ కంటి మల్లేశం అంబటి విశ్వనాథం మునిపల్లి రామకృష్ణ చింత ఆనంద్ కుమార్ చిలువరి రవికుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ చింత గోపాల్ అడ్డగట్ల మనోహర్ గుండు రవి నాగుల విజయ్ రుద్రమానయ్య బిట్ల ప్రేమ్ కుమార్ గడీల గణేశం గోనె శంకర్ రుమాండ్ల రాజు గార్ల ఆధ్వర్యంలో నిర్వహించడము జరిగినది భోజనాల కార్యక్రమం దాండియా కోలాటం అందరినీ ఆకట్టుకున్నాయి పద్మశాలి యువత అధ్యక్షులు పని కృష్ణ కే శ్రీకాంత్ అలియాస్ ( డబ్బా నాని)నాని కొత్త కొండ దుర్గయ్య ఫంక్షన్ హాల్ను సమ్మేళన కార్యక్రమమునకు ఇచ్చినారు.





# ముష్టిపల్లిలో కాంగ్రెస్ ఖాళీ

- వలసల జోరు కొనసాగుతున్న కారు జోరు స్పీడు
- కారు జోరు.. వార్ వన్‌సైడ్..
- అభివృద్ధి చేసే ఎమ్మెల్యేకే మా మద్దతు అంటున్న ప్రజలు



**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 29:**

కొల్లాపూర్ నియోజకవర్గం లోని రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ నుండి ఎక్కువ అవుతూ గులాబీ గూటికి చేరుతున్నారు. ఆదివారం ముష్టిపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో గులాబీ డ్యూటీకి చేరుకున్నారు. శ్రీ కృష్ణని భూమిని తాకట్టు పెట్టి బ్యాంకులను ముంచిన నాయకులకు ఓట్లు అడిగే హక్కు లేదనని పార్టీలో చేరిన వారు అన్నారు. పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన..వార్డు సభ్యులు గుర్రాల వెంకటస్వామి, పరుశురామ్ లతో పాటు మరో 50 మంది నాయకులు, కార్యకర్తలు బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సొంత పార్టీ వాళ్ళకే కండువాలు కప్పుతూ, కాంగ్రెస్ పార్టీలో చేరికలు అంటూ ప్రచారం చేసుకుంటున్నరని విద్దూరంగా విమర్శించారు. అభివృద్ధికి పట్టం కట్టాలని ,మరొక్క సారి ఆశీర్వదించాలని బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజలను, ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో పాటు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజలకు కొండంత అండ

## ఆరు గ్యారెంటీ స్కీములతో ప్రజల్లోకి విస్తృత ప్రచారం

## జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుంద మల్లికార్జున్



**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 29:**

అన్ని వర్గాల ప్రజలకు సమబాగంగా చూసుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ తోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుంద మల్లికార్జున్ అన్నారు. ఆదివారం అచ్చంపేట నియోజకవర్గం లోని ఉప్పునుంతల మండల కేంద్రంలోని వెల్టూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, అదేవిధంగా 6 గ్యారంటీ స్కీములపై ప్రజలకు సంపూర్ణంగా అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు మద్దతుగా ప్రతి ఒక్కరు నిలవాలని ఈ సందర్భంగా ఓట్లను కోరారు. మరోపక్క డాక్టర్ వంశీకృష్ణ తనయుడు నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేపడుతున్నారు. మరోపక్క అమ్రాబాద్ జెడ్పిటిసి అనురాధ ప్రచారం కొనసాగిస్తున్నారు. పార్టీ శ్రేణులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామ గ్రామం లో పల్లె పల్లె తిరుగుతూ ఓటర్ల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే సంబంధ వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఓటర్లను కోరుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ స్కీములపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లోకి వివరిస్తు హోటల్ దగ్గరికి వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్, కృష్ణ, ప్రహ్లాద్, స్వామి, రాజు, హుస్సేన్, శ్రీకాంత్, కుర్మయ్య, మల్లయ్య, కృష్ణ, ఆనందులతో పాటు తదితరులు పాల్గొన్నారు.







### నాచారంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి

# రాఘవేంద్ర నగర్ యువకులు

**ఉప్పల్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 29:**

ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీ యువకులు బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన హరీష్ గౌడ్ గణేష్ నాయక్ పాండు గౌడ్ బద్రి గౌడ్ ప్రకాష్ మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ సభ్యులందరూ సుమారుగా 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యం రెడ్డి మరియు మల్లికార్జున్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

